ప్రియుని కోసం ఎదురుచూసిన ఆమె ఆశ ఫలించిందా?

మిస్...కిస్...

నీటి తుంపరుల జల్లుల తాకిడికి ఆలవోకగా తలలు ఊపుతూ... పూలగంధాలను విసురుతున్నాయి అందమైన రంగురంగుల గులాబీలు. పూలమొక్కలకు నీళ్ళుపడుతున్న 'వసుంధర' తదేకంగా పూలవైపు చూస్తూ తనలోనే నవ్వుకుంటుంది... ఆమె కళ్ళముందు 'వర్డన్' రూపం పదేపదే కదాలాడుతుంది.

అమెరికాకు వెళ్ళేముందురోజు అతనితో గడిపిన మధురమైన క్షణాలు అన్ని అల్లుకుంటూపోతే అవి ఒక మరుపురాని మధురమైన అనుభూతి మాలికలై తనువు మనస్సు చుట్టు ప్రతిక్షణం పరిభ్రమిస్తూ ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

ఇంతలో తోటమాలి అటుగా వచ్చి "అమ్మగారు మధ్యాహ్నం మీ కోసం పోస్టువచ్చింది" అన్నాడు.

"అలాగ... లాన్‌లో కుర్చీ టీపాయివేసి లెటర్స్ ఇలా తీసుకురా" అంది.

నీళ్ళ పైప్ కొబ్బరి చెట్టులోవేసి వెనుతిరగబోయేంతలో పైప్ కనెక్షన్ 'ఫట్'మని తెగి నీళ్ళు జివ్వుమని పైకి లేచి ఆమెను పూర్తిగా తడిపేసింది... చటుక్కున ఆమె ప్రక్కకు తప్పుకుని పైట తీసి చేతులు తుడుచుకుంటూ ఆరోజు 'వర్డన్' కూడా ఇలాగే తనను నీళ్ళతో తడిపేసి... అనుకుంటూ ఆమె ఆరోజు జ్ఞాపకాల్లోకి జారిపోయింది. గోడ గడియారంలోని లోలకంలా 'వర్డన్' అసహనంగా గదిలో పచార్లు చేస్తున్నాడు. ఇరవై ఎనిమిది సంవత్సరాలు జీవితం చదువుతోనే ఎటువంటి థ్రిల్ లేకుండా గడిచిపోయింది. హాయిగా మ్యారేజ్ చేసుకుని కొత్త దేశంలో

నూతన వధువుతో ఆమె మృదువైన హస్తాల లో ఆమె గుండెలమధ్య నలిగిపోతూ... ఆ టోపాకి అతని గుండెలో తియ్యని బాధని జివ్వుమని రేపాయి. అనుకోని కారణాలవల్ల వివాహం వాయిదాపడి మ్యారేజ్‌కి ఇంకా టైంవుంది. కాని వయస్సు అల్లరికి హద్దులేదే ?... యవ్వనపు కోరికలు నిలువనీయకుండా ఒకటే తొందర చేస్తున్నాయి.... అతనిలో

ఆత్రత క్షణక్షణం ఉరకలు వేస్తోంది. టీపాయి పైన ఉన్న ఫోన్ రిసీవర్ అందుకుని నెంబర్ డయల్ చేసాడు. అవతలివైపునుండి 'హలో' అన్న తియ్యని కంఠం విన్న 'వర్ధన్' ఉత్సాహంతో హలో! 'వసుంధర' గుడ్ మార్నింగ్. వర్ధన్‌ని మాట్లాడుతున్నాను అన్నాడు.

ఓ మీరా... ఆర్ యు రెడీ టు గో టు అమెరికా?'' ఆమె అడిగింది ఆత్రతగా.

''యస్!... ఐహేవ్ టు మూవ్ ఫాస్ట్ ఫ్రమ్ హియర్'' అన్నాడు ఇంకా ఏమిటి విశేషాలు అడిగింది. గొప్ప విశేషం ఒకటి మిగిలిపోయింది. అది కూడా 'డిస్‌పాస్' చేసుకుంటే అన్నీ పూర్తయినట్లే...దాని కి కొంచెం మీ సహకారం కావాలి... అన్నాడు సందేహిస్తూ.

''వైనాట్! ఐయామ్ రడీ టు హెల్ప్ యు ఫర్ ఎవర్'' అంది మామూలుగా.

''అయితే ఒక్క గంటలోపుగా బీచ్‌కి వస్తే అదేమిటో చెపుతాను... ఎందుకంటే భాషలో చెప్పలేనిది భావంతో చెపుదామని''. .. అన్నాడు.

''ఓగాడ్! భాష, భావం అంటున్నారు.. . మా ఇంట్లో ఇలాటి పైత్యాలు సహించరు బాబు'' అంది మొహమాటంగా.

''ప్లీజ్... ప్లీజ్ నీకాబోయే శ్రీవారి కోసం... అర్థించాడు. అతవలివైపునుండి రెండుక్షణాలు నిశ్శబ్దం...

''సరే వస్తాను కాని ఏలాటి అల్లరి పనులు చెయ్యనంటే?''

''ఒకె...ఒకె! వస్తావుగా... ఇదిగో పింక పోని టెమిల్ చుడిదార్‌లో మాత్రం రావద్దు... చక్కగా వైట్‌కలర్ శారీలో మనులేత నడుము దర్శనమిస్తూ... మొగ్గలాంటి బొడ్డు కవ్విస్తూ... అందాలన్నీ నాకు మాత్రమే కనిపించేలా రావాలి...

ఏయ్ అదిగో అప్పుడే నాంది మొదలా?..

అంది మారాంచేస్తూ

''ఏది ఇంకా ప్రస్తావనకురాంచే?'' అంటూ పకపక నవ్వుతూ రిసీవర్ క్రెడిల్ చేసాడు...

ఉవ్వెత్తున ఎసిగిపడుతున్న అందమైన కెరటాలు... ఒకదాని వెనుక మరొకటి పరుగెడుతూ పరుగు పందేలు ఆడుతూ మెత్తని ఒడ్డును 'ఢీ' కొంటున్నాయి. బీచ్‌కు సమీపంలో ఉన్న పార్క్‌లో అందమైన జంటలతో, పిల్లల కేరింతలతో కలర్‌ఫుల్ నీళ్ళను చిమ్ముతున్న ఫౌంటెన్... సంధ్యా సమయంలో 'ఉడాపార్క్' కళకళ లాడిపోతుంది...

దూరంగా 'వసుంధర' మందగమనంతో వస్తూ కనపడింది... వెన్నెల తీగలన్నీ కుచ్చుళ్ళు జేరాడ పోసినట్లు వైట్ క్రీప్ కలర్ శారీలో, ఆమె... ఒక శ్వేత గులాబిని చిరుగాలిదోసిట్లో పట్టుకొని పదిలంగా అందిస్తున్నట్లు... ఆమెను తదేకంగా చూస్తూ వుండిపోయాడు.

''హలో... ఏమిటి శిలాప్రతిమలా వుండిపోయారు...'' అంది దగ్గరికివస్తూ.

''అమ్మాయిలు అందాలను కుమ్మరిస్తుంటే తట్టుకోలేక మనుష్యులకు మతులుపోయి శిలలైపోతారు పాపం... ఏం చేస్తాం'' అన్నాడు చిలిపిగా...

''కిన్నెరసాని వచ్చిందమ్మ వెన్నెలపైటేసి '' అన్న పాట విన్నావా? దానికి ప్రాణంపోస్తే అచ్చం నీలాగే వుంటుంది వసుంధరా! అన్నాడు ఆమె కళ్ళలోకి మత్తుగా చూస్తూ..

''అబ్బో కవిత్వం నాభినుండి తోసుకుంటు వస్తున్నట్లున్నదే'' అంది కిలకిలా నవ్వుతూ...

''వసుంధరా''.. అంటూ మృదువుగా పిలిచాడు''... నేను ఒకటి అడుగుతాను... కాదనకూడదు... అడిగాడు.

''ఒక్కటంటే''... అడిగింది అమాయకంగా.

''అది... అది'' ఆమె చెవి దగ్గరకు వచ్చి, ''ఒక్కటంటే... ఒక్క ముద్దు'' ఇవ్వాలి... అన్నాడు రహస్యంగా.

''వ్వాట్''.. అదిరిపడింది... ''ఒక్క ముద్దే?'' కళ్ళంతా ఆశ్చర్యం నింపుకొని అంది. చటుక్కున లేచి ముందుకు పరుగెత్తబోయి, కుచ్చిళ్ళు అడ్డుపడి దబ్బున ముందుకు పడింది... ఆమె చెయ్యిపట్టి ఆపబోయిన అతని అనుకోని ఊపుకు తూలి ముందుకు పడ్డాడు... పరుగులెడుతూ వస్తున్న పెద్ద కెరటం ఒకటి అల్లరిగా వాళ్ళిద్దరిని పూర్తిగా తడిపేసింది...

నీలికెరటాల మధ్య ఊగుతూ... తూగుతూ... అలలపై మత్తుగా తేలుతూ.... భయంతో అల్లుకుపోయిన ఆమె... తమకంతో హత్తుకొని పోయిన అతను... రవివర్మకు కూడా అందని రహస్య భంగిమ... ఇద్దరి మధ్య ఇరుక్కుపోవటానికి ప్రయత్నించిన అలలు విసలమవుతున్నాయి.

మొట్టమొదటిసారిగా... పురుషస్పర్శ.. కొత్తగా ఎంతగా మత్తుగా యవ్వనపు జ్వాలలు నెమ్మదిగా ఆమెలో రాజుకుంటున్నాయి. అతను కూడా స్త్రీ స్పర్శతో ఏదో తెలియని అయోమయస్థితిలో ఉన్నాడు... ఊహాతీతమైన ఆనందోద్వేగంతో ఆగలేని... ఆపలేని ఏదో తొందర నరనరాల్లో పాకిపోయి మతిపోగొడుతుంది..

నీటి తుంపరలు ముత్యాలై ఆమె నాసికం

ప్రేమికులు!

ప్రియురాలు ప్రియుణ్ణి అయోమయంగా అడిగింది "మన ప్రేమ గురించి మా నాన్నకి ఎలా చెప్పాలో అర్థంకావడంలేదు."

''అమ్మకో, నాన్నకో అయితే ఎలాగో చెప్పొచ్చు. మా ఆవిడకి ఎలా చెప్పాలో...?''

''...!!!''

—యం.డి.రియాజ్ పాషా (సామర్లకోట)

పైనుండి పెదవులపైకి జారి ఒక్క క్షణం ఆగి "ముద్దుకే ముద్దొచ్చేలా" ఉన్న ఆ పెదవులను ఎలా ముద్దాడాలో సందేశమిస్తూ. . ఇస్తూ... అక్కడినుండి జర్రున ఆమె గుండెల మధ్యకు జారిపోయింది. అతని పెదవులు ఆమె పెదవులదరి చేరుతూ చేరుతూ మృదువుగా ఒకటిపై ఒకటై రెండురెండ్ల ఒక్కటై కలిసిపోయి అతనుతన పెదవులతో మెత్తగావత్తి నొక్కి... అతని నాలుక ఆమె నోటిలోకి చొరబడి... కలబడి ... విడవడి మళ్ళీ కలబడి అంతంలేని అలతో కోరికల కోటలో ఇరుక్కుపోయి ముద్దుల మధువులు గ్రోలుతూ... ఇద్దరు జర్రులు 'బ్లాంక్' అయిపోయి వారికి తెలియకుండా క్షణాలు జారిపోతున్నాయి.... 'అమ్మగారు'... అన్న పిలుపుతో ఉలిక్కిపడి వసుంధర 'ఏమిటి' అన్నట్లు చూసింది. "ఇదిగోండమ్మగారు! జస్ట్!" అంటూ లెటర్ ఇచ్చాడు. లెటర్‌పై అక్షరాలను గుర్తించి ఆత్రుతగా లెటర్ చదవసాగింది. అక్షరాలపెంబడి ఆమె కళ్ళు పరుగెడుతున్నాయి. చదువుతున్నకొద్దీ ఆమె సగంలోనే స్థాణువు అయిపోయింది. ఆపై అక్షరాలు ఆమె కంటికి కనబడక మసకబారిపోయినాయి. "నో" అంటూ దిక్కులు ప్రతిధ్వనించేలా అరిచింది. ఆమె శరీరం భయంతో నిలువెల్ల వణికిపోతుంది! నో... నెవ్వర్... ఇలా కలలో జరగటానికి వీలులేదు అనుకుంటూ ఆమె మళ్ళీ లెటర్ చదవడానికి బలవంతంగా శక్తిని కూడదీసుకుంటూ .. ఈ లెటర్ లెటర్ వర్డన్‌దే... అంటే... వర్డన్ అమెరికానుండి వచ్చాడా...

డార్లింగ్ 'వసుంధర'...

నా అంత దురదృష్టజాతకుడు ఈ ప్రపంచంలో మరొకడు ఉండడేమో. నా కారణంగా నీ జీవితం నాశనం కాకూడదనే ఉద్దేశంతో ముందుగానే తెలియచేస్తున్నాను. అమెరికా వచ్చిన కొద్ది రోజులలోనే నా ఆరోగ్యం క్షీణించి పోయింది. చివరికి మెడికల్ రిపోర్ట్ నా 'లైఫ్ లైన్‌ని' నిర్ణయించాయి. ప్రపంచమంతా భయకంపితుల్ని చేస్తున్న అతిభయంకరమైన డిసీజ్‌కు గురియైన 'ఎయిడ్స్' రోగిని...దయచేసి నన్ను మరిచిపో..

క్షమించమని ప్రార్థిస్తూ ఎవరికీ ఏమీకాని వర్డన్. లెటర్ క్రింద పడవేసి ఆమె గారిలా బయటకు దూసుకెళ్ళింది. సరాసరి వర్డన్ ఇంట్లోకి ఒక ఉన్మాదిలా పరుగెత్తికెళ్ళింది. "ఇలా జరగడానికి వీల్లేదు" అంటూ పిచ్చెక్కినట్లుగా అరుస్తూ అతని కాళ్ళవద్ద గుండెలు అవిసేలా ఏడుస్తోంది. ఆమె తలపై నిమురుతూ ఏదో మెత్తని చేతి స్పర్శకు ఆమె తలఎత్తి చూసింది. ఎదురుగా వర్డన్, నిలబడి... చిరునవ్వు నవ్వుతూ తనవైపు చిలిపిగా చూస్తూ... "వసుంధర"పైకి లే ఎండుకలా అయిపోయావు. సరదాగా నిన్ను ఏడ్పించి ఫూల్‌ని చేద్దామని అలా రాశాను అంతే. "ఈరోజు ఏప్రిల్ ఫస్ట్ కదా?" అన్నాడు. యూ నాటీ ఇంత భయంకరమైన జోకా? అంటూ అతని గుండెలపై వాలిపోయింది.

ఓ! కమాన్ సైస్వీటీ... అంటూ ఆమెను గుండెకు హత్తుకున్నాడు.